## పోలవరం నియోజక వర్గానికి 22 కోట్లు పంచాయతీ నిధులు

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జులై 25:**పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి పంచాయితీ నిధులు 22 కోట్లు మంజూరు చేయడం జరిగిందని పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీరాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ ను మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి నిధులు అడగడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అడిగిన వెంటనే 22 కోట్లు పంచాయితీ నిధులు మంజూరు చేయటం జరిగిందని అన్నారు. ఇటీవల వచ్చిన వరదలకు చిర్రి బాలరాజు చేసిన సేవలను కృష్ణ తేజ అభినందించారని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి నియోజకవర్గం తరపున చిర్రి బాలరాజు అభినందనలు తెలిపారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## హొంమంత్రి అనితను కలిసిన విక్రమాదిత్య



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 25:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హొంమంత్రి వంగలపూడి అనితను విజయవాడ ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలవటం జరిగిందని కొవ్వూరు నియోజకవర్గ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హొంమంత్రితో కొవ్వూరు నియోజకవర్గంలోని పలు విషయాలు చర్చించడం జరిగిందని అన్నారు. విక్రమాదిత్యతో పాటుగా కూచిపూడి లక్ష్మణరావు, ఇంటి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణపతి తదితరులు ఉన్నారు.

### బురద మయమైన తారు రోడ్డు-
## పట్టించుకోని సంబంధిత అధికారులు

**వై రామవరం, పెన్ పవర్,జూలై 25 :** ట్రాక్టర్లతో వచ్చిన మట్టి వలన తారు రోడ్డు బురదమయంగా మారిందని, సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. అడ్డ తీగల, వై రామవరం

రెండు మండలాల సరిహద్దులో ఉన్న పెద్దేరు నుండి ఇసుక తోలుతున్న ట్రాక్టర్లు, వాటి చక్రాల నుండి వచ్చిన బురద మట్టి ప్రధాన రహదారిపై పడడంతో తారు రోడ్డు బురద మయంగా మారిందని స్థానికులు అంటున్నారు. ప్రస్తుతం పడుతున్న చిరు జల్లులతో బురద మట్టిపై మోటార్ సైకిల్ ప్రయాణిస్తే ప్రమాదాల సంభవించే పరిస్థితులు ఉన్నాయని వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై బురద మయమైన మట్టి చేరకుండా చర్యలు తీసుకోవలసిన రెవెన్యూ, ఆర్ అండ్ బి, పోలీసు శాఖల సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రహదారులు బురద మయము కాకుండా, ఏ విధమైన ప్రమాదాల సంభవించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుచున్నారు.



### సమస్యలు తెలుసుకుంటూ...
## సహాయం అందిస్తాం

**చింతూరు, పెన్ పవర్, జులై 25:**వరద బాధితులకు ఇబ్బంది లేకుండా వెంట వెంటనే సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ యస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ఎజీ కోడేరు పంచాయతీలోని మల్లెతోట, ఉలుమూరు గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ, సహాయక చర్యలు అందిస్తూ జిల్లా కలెక్టర్ పర్యటన సాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద ముంపు బాధితుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రతి మండలానికి ఐఎఎస్ అధికారులను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మల్లెతోట, ఉలుమూరు గ్రామంలోని వరద బాధితులకు కూరగాయలు, బియ్యం, వంటనూనెతోపాటు టార్చ్ లైట్, కొవ్వొత్తులు, పాల ప్యాకెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వరద బాధితులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా వరద బాధితులతో మాట్లాడి గ్రామ సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే విధంగా ఆదేశాలు జారీ చేసారు. విఆర్ పురం మండలం వెళ్లే రహదారి రామవరం, చొప్పెల్ల మధ్యలో రోడ్డు మీదకు వరద నీరు రావడంతో ఆ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. మల్లె తోట, ఉలుమూరు గ్రామాల ప్రజలకు పోలవరం ప్రాజెక్టు ముంపు జాబితాలో చేర్చి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ స్పందిస్తూ, ఈ రెండు గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కొరకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. వరద పరివాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలను వెంటనే కంట్రోల్ రూమ్ లకు తెలియపరచాలని సూచించారు. అనంతరం

-4 లో



## పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించండి....





● జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్

**ఎటపాక, పెన్ పవర్, జులై 25 :**వరద ముంపు గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జే. అభిషేక్ గౌడ్ ఆదేశించారు. గురువారం ఎటపాక మండలంలోని టిపి వీడు, నెల్లిపాక, గన్నవరం గ్రామాలలోని వరద ముంపు బాధితుల పునరావాసం కేంద్రాలు పరిశీలించి నిత్యవసర వస్తువులు సక్రమంగా అందినదీ లేనిది ఆరా తీశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వరద బాధితుల పునరావాస కేంద్రాల్లు, ఆయా గ్రామాలలో అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని, అంటువ్యాధులు ప్రభాలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వరదల సమయంలో నదీ పరివాహక ప్రాంతాలలోని ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పునరవాస కేంద్రాలలోని ఆయా గ్రామాలలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జేసి సూచించారు. ఈ పర్యటనలో తాసిల్దార్ శేఖర్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని ఛమురు సంస్థలు గ్రామాలభివృద్ధికి
## ఆర్థికంగా సహకరించాలి కలెక్టర్.

**అమలాపురం పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ జూలై 25:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో చమురు సహజవాయుల సంస్థ కార్యక లాపాలు నిర్వహిస్తున్న ప్రాంతాల్లో కార్పొ రేట్ సామాజిక బాధ్యత నిధులతో గ్రామాల అభివృద్ధికి ఇతోధికంగా

-4 లో



## ముంపు మండలాలలో పర్యటించిన జాయింట్ కలెక్టర్.





**పి గన్నవరం/అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ జూలై 25:**గోదావరి నది వరదలు మూలంగా ముంపు ప్రభావిత ప్రాంతాలో ముంపు బాధితులు ఎటువంటి భయాందోళనకు గురి కావాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి అన్నారు. గురువారం ఆమె ముంపు ప్రభావిత ప్రాంతా లలో విస్తృతంగా పర్యటించి ముంపు బాధితులకు అన్ని విధాల భరోసా నిస్తూ సహాయక చర్యలు అందుతున్నది లేనిది ముంపు బాధితులను అడిగి తెలు సుకు న్నారు. తొలుతగా ఆమె మామిడి కుదురు మండలం అప్పన పల్లి కాజువే, మల్కిపురం మండలం రామరాజు లంక స్లూయిస్, సఖినేటిపల్లి మండలం టేకి శెట్టిపాలెం అప్పన రాముని లంక కాజ్వే లను సందర్శించి ముంపు ప్రభావాన్ని పరిశీలించారు. పెద్ద తిప్ప గ్రామంలో ప్రాథమిక పాఠశాల ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించి విద్యా బోధన పట్ల ఆరా తీసి నేర్చుకున్న పాఠ్యాంశాల పట్ల ఏ మేరకు అవగాహన కలిగి ఉన్నది ఆమె ప్రశ్నించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామంలో 126 అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల హాజరు మెనూ ఏర్పాట్లను రికార్డులు ఆధా రంగా తనిఖీ నిర్వహించారు. అనం తరం పెద్దతెప్ప స్లుయిజ్ వరద ప్రభా వాన్ని ఆమె పరిశీలించారు రామరాజు లంక గ్రామంలో ముంపు బాధితులకు సరఫరా చేస్తున్న త్రాగునీటి ప్రక్రియను ఆమె నిశ్చితం గా పరిశీలన చేసి ముంపు బాధి తులు అందరికీ సురక్షితమైన తాగునీటిని మాత్రమే అందించాలని ఆదేశించారు. నున్న వారి బాడవ వద్ద ఏటిగట్టును ఆమె అధికారు లతో కలిసి పరిశీలించారు. లంకల గన్నవరంలో ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి ముంపు బాధితుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని స్థానిక అధికారులు అన్ని విధాలుగా సహాయక చర్యలు చేపడతారని తెలిపారు. జి పెదపూడి లంక నుండి గోదావరి గట్టు వరకు ట్రాక్టర్ పై నుంచి వరద ప్రభావాన్ని పరిశీలించారు. అదేవిధంగా పెదపూడి గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు అనంతరం కొత్తపేట రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సిబ్బందితో రెవెన్యూ రికార్డుల

-4 లో

## అన్నదేవరపేట అంగన్వాడీ ఫ్రీ స్కూల్లో కుళ్ళిన కోడి గుడ్లు



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 25:**అన్నదేవరపేట బీసీ కాలనీలోని కోడ్ నెంబర్ 96, సెంటర్ 8 గల అంగన్వాడీ ఫ్రీ స్కూల్లో పిల్లలకి ఇచ్చే గుడ్లు కుళ్లిపోయి రావటం జరుగుతుందని సెంటర్ ఆయా స్థానిక టీడీపీ యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్యకు తెలిపారు. అదేవిధంగా 15 రోజులకి ఒకసారి గుడ్లు అంగన్వాడీ స్కూల్ కి రావటం వల్ల ఎక్కువ రోజులు గుడ్లు నిల్వ ఉండి కుళ్ళిపోవటం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ నేపథ్యంలో విక్రమాదిత్య మాట్లాడుతూ అంగన్వాడీ స్కూల్ కి వెళ్లడం జరిగిందని, గుడ్లు కుళ్లిపోయి నాణ్యత లేకుండా ఉన్నాయని తెలిపారు.

-4 లో

# రైతులకు భరోసా ఇచ్చిన కలెక్టర్ మహేష్ కుమార్.





**ఉప్పలగుప్తం,/అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 25:** వరి పంట ముంపు సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో క్షుణ్ణంగా చర్చించి అనువైన విధానాన్ని ఎంపిక చేసి శాశ్వత పరిష్కార మార్గాలు చూపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రైతులకు భరోసా నిచ్చారు.. గురువారం స్థానిక మండల పరిధిలోని రాఘవులు పేట గచ్చకాయల పోర కూనవరం గ్రామా లలో జిల్లా కలెక్టర్ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. తొలుత రాఘవులుపేట గచ్చకా యలపొర కూనవరం మేజర్ డ్రైన్,, కూనవరం సముద్రపు మొగ ప్రాంతాలను పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారిని కలిసిన రైతులు ముక్తకంఠంతో సముద్రపు మొగ, డ్రైనేజీలు పూడిక మూలంగా ఏర్పడే ముంపు సమస్య పరిష్కారానికి శాశ్వత ప్రాతిపదికన పరిష్కార మార్గాలు అన్వేషించి ప్రతి ఏడాది పంట నష్టపోకుండా ముంపు బెడద ను తప్పించాలని వేడుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముంపు నివారణ చర్యలపై జలవనరులు, డ్రైనేజీ ఇంజనీర్లతో అధ్యయనం చేసి శాశ్వత ప్రాతిపదికన రైతాంగానికి పరిష్కార మార్గాలు చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డివి జనల్ ఇంజనీర్ ఎన్ వి వి కిషోర్ జూనియర్ ఇంజనీర్ కే సునీత, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతి కల్పించాలి: కలెక్టర్ నాగరాణి



- ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష

**పోడూరు,. పెన్ పవర్, జులై -25:**జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంక్షేమ వసతి గృహాల అత్యవసర మరమత్తులపై ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై సమీక్షించారు. సంక్షేమ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు చదువుతోపాటు, మెరుగైన వసతి కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో మొత్తం 46 ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలు నిర్వహిస్తుండగా, వీటిలో 35 వసతి గృహాలు ప్రభుత్వ భవనాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటిలో ఎస్సీ 25, బిసి 09, ఎస్టి 01 వసతి గృహాలు ఉన్నాయని, వీటిలో మరమ్మత్తులను చేపట్టుటకు సుమారు రూ. 2.65 కోట్ల అంచనాలతో గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదన తయారు చేసే సమర్పించడం జరిగిందన్నారు. ఎస్సీ వెల్ఫేర్ కు సంబంధించి తాడేపల్లిగూడెం పరిమళ, తణుకు బాలికలు, పాలకొల్లు ఆనంద నిలయం, పెంటపాడు బాయ్స్ అండ్ గర్ల్స్ వసతి గృహాలలు, బీసీ వెల్ఫేర్ కు సంబంధించి కాళీపట్నం, పాతపాడు వసతి గృహాలు, ఎస్టి వెల్ఫేర్ కు సంబంధించి భీమవరం వసతిగృహం మరమ్మత్తులను అత్యవసరంగా చేపట్టాల్సిఉందని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ అత్యవసర మరమ్మత్తులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. వసతి గృహాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఏదైనా చిన్న మరమ్మత్తు వచ్చినప్పుడే హెచ్ డ.బ్ల్యు.ఓలు శ్రద్ధ కనపరచి రిపేర్ కు చర్యలు తీసుకుంటే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు హెచ్.డబ్ల్యూ.ఓలు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, జిల్లా గృహనిర్మాణ శాఖ ఈ ఈ జి.పిచ్చయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, సాంఘిక సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ ఎస్.సత్యనారాయణ, సోషల్ వెల్ఫేర్ హెచ్ డబ్ల్యు ఓ భానుమణి, ట్రైబల్ వెల్ఫేర్ హెచ్.డబ్ల్యూ.ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జిల్లాలో అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి





**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్**

**అమలాపురం టౌన్, పెన్ పవర్ జూలై 25:**జిల్లాలో అర్హులైన అంగన్వాడీ హెల్పర్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి బేబీ రాణి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా అమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ప్రాజెక్ట్ మీటింగ్ సందర్భంగా ఆమె అంగన్వాడీలు ఉద్దేశించి మాట్లాడతూ సెంటర్లు ఇవ్వాల్సిన ఫీడింగు దాదాపు కందిపప్పు నాలుగైదు నెలలుగా అందట్లేదు అని, పనిచేయని సెల్ ఫోన్ ఇచ్చారని రోజుకు ఒక కొత్త యాప్ లు ప్రభుత్వం తీసుకొస్తుందని సమ్మె కాలంలో అన్ని యాప్లు కలిసి ఒక యాప్ చేస్తామని చెప్పి అధికారులు హామీ ఇస్తే ఇప్పుడు అధికారులు రోజుకు ఒక కొత్త యాప్ తీసుకొస్తున్నారని తీవ్రమైన పనిభారాన్ని అంగన్వాడి పై రుద్దుతున్నారని ఆమె ఆవేదన 42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర అధికారులు ఇచ్చిన మినిట్స్ కాఫీ ఆధారంగా ఆధారంగావెంటనే జీవోలు విడుదల చేయాలని , అంగన్వాడి వ్యక్తం చేశారు కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణవేణి మాట్లాడుతూజూలై నెలలో వేతనాలు పెంచుతామన్నా అధికారులు హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం చర్చిలు జరిపి అంగన్వాడీల వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీలపై రాజకీయ వేదింపు లు ఆపాలని తక్షణ సమస్యలు పరిష్కారం కొరకు జిల్లాలో అంగన్వాడీ యూనియన్ లీడర్స్ తో అధికారులు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బలరాం అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు కే విజయలక్ష్మి అమూల్య, చంద్రకళ ,పార్వతి తదితరులు పాల్గొన్నారు

# విజయ్ కుమార్ ను పరామర్శించిన రమణారావు.

**ఉప్పలగుప్తం. పెన్ పవర్ ,జూలై 25** మాతృవియోగంతో బాధపడుతున్న గోపవరం కు చెందిన వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్ ను గురువారం పలువురు పరామర్శించారు. విజయ్ కుమార్ తల్లి సత్యవతి ఇటీవల మృతి చెందారు.సత్యవతి చిత్రపటానికి అమలాపురం నియోజకవర్గం వైసీపీ నాయకులు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు, భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ వైసిపి మండల కార్యదర్శి పినిపే జయరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.విజయకుమార్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు.పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు నేలపూడి సుగంధ కుమార్,బడుగు శ్రీను,బీర బాలరాజు,కోటుం లోవరాజు,కుంచే బాబులు వుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, కుంచే అర్జున్, పోలినాటి భీమేష్ తదితరులు ఉన్నారు.




# సమస్యలు తెలుసుకుంటూ... సహాయం అందిస్తాం



- 3 పేజి తరువాయి

అంగన్వాడి కేంద్రంలోని బాల బాలికలకు ఏర్పాటుచేసిన పాలు గుడ్లు తదితర పౌష్టికాహారం నకు సంబంధించిన సరుకులను పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ వెంట చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య, ఏఎస్ పి రాహుల్ మీనా, తాసిల్దార్ నజీముల్లా, ఎంపీడీవో రవిబాబు , పంచాయతీ కార్యదర్శి జి జగజ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదేవరపేట అంగన్వాడీ ఫ్రీ స్కూల్లో కుళ్ళిన కోడి గుడ్లు



- 3 పేజి తరువాయి

గుడ్ల పంపిణీ విధానంపై మార్పులు చేసి పిల్లలకి సరైన పోషక ఆహారం అందించే విధంగా కూటమి ప్రభుత్వంలో ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని, నాణ్యత లేని గుడ్లను సప్లయి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని, దీనిపై సంభందిత అధికారుల ద్వారా విచారణ జరపాలని కోరుకుంటున్నామని చెప్పారు.

# ముంపు మండలాలలో పర్యటించిన జాయింట్ కలెక్టర్.

- 3 పేజి తరువాయి

భద్రత రెవెన్యూ అంశాల నిర్వహణ తీరుపట్ల సిబ్బందితో సమీక్షించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు జే వి వి సత్యనారాయణ జి కేశవర్ధన రెడ్డి, మత్స్యశాఖ ఏడి వర్ధన్ ,తాసిల్దార్లు అనిత పెద్దిరాజు హుస్సేన్, మరిక మ్మ, ఎంపిడిఓ త్రిశూలపాణి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ పద్మనాభం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఛమురు సంస్థలు గ్రామాలభివృద్ధికి ఆర్థికంగా సహకరించాలి కలెక్టర్.



- 3 పేజి తరువాయి

ఆర్థిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఓఎన్జిసి అధికారులను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు చమురు సహజ వాయువులు సంస్థ తూర్పు ప్రాంత ఆఫ్ సోర్ ఎసెట్ కాకినాడ ప్రతినిధులు జిల్లా పంచాయతీ అధికారి సిపిఓ లతో సమావేశం నిర్వహించి ఓడల రేవు తదితర ప్రాంతాలలో మూడు క్లస్టర్ల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాలను ఓఎన్జిసి ప్రతిని ధులు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భం గా ఓఎన్జిసి అధికారులు ముడి చమురు, గ్యాస్, నీటి విభజన విధానం పైప్ లైన్ భద్రత గోదావరి బేసిన్లో చమురు సహజ వాయువులు డ్రిల్లింగ్ ద్వారా వెలికితీత, డ్రిల్లింగ్ సమయంలో ఆ ప్రాంతంలో చేపల వేట కోల్పోయిన మత్స్య కారులకు జీవనభృతి అందించడం, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు కేటాయింపు, తదితర అంశాలను విశదీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు విధి విధానాల పరంగా విడుదల చేస్తూ నిక్షేపాలు వినియోగించుకుంటున్న చము రు సంస్థలు ఈ ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు చమురు, సహజవాయువు సంస్థ (ఓఎన్జిసి) వారి కార్యకలాపాలపై జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా పంచాయితీ అధికారి, ఓఎన్జిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించి కార్పోరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్) నిధులు కేటా యింపు అంశాలపై క్షుణ్ణంగా చర్చిం చడం జరుగుతుందని తెలిపారు. ఓఎన్జిసి చమురు నిక్షేపాలు వెలికి తీస్తున్న గ్రామాల జాబితాను సిద్ధం చేసి గ్రామాభి వృద్ధికి స్థానిక ప్రజల డిమాండ్ అంశాలను సమర్పించాలని జిల్లా పంచాయితీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చమురు సహజ వాయువుల సంస్థ ఎస్టేట్ మేనేజరు కార్యనిర్వాహక సంచాలకులు రత్నెస్ కుమార్, సీజీఎం మెకానికల్ నిర్మల్ కుమార్, హెడ్ హెచ్ ఎస్ సి మేనేజర్ భాస్కరరావు, హెచ్ ఆర్ హెడ్ సునీల్ కుమార్ ,ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ ఏ గుప్తా, ప్రొడక్షన్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ మురుగవెల్, సీనియర్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ సాదా భన్వర్, ఫణీంద్ర నరేంద్ర, సిపిఓ వెంకటేశ్వర్లు జిల్లా పంచాయతీ అధికారి డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ భవనంపై కూలిన భారీ వృక్షం..

- సెలవు కారణంగా విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం.
- పట్టించుకునే అధికారులు కరువు..





**దేవీపట్నం,పెన్ పవర్,జూలై25:**మండలంలో మద్దిరాతిగూడెం గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలపై జులై 22వ తేదీన భారీ వృక్షం కూలిపోయింది.పాఠశాలకు సెలవు కావడంతో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. పాఠశాలపై భారీ వృక్షం కూలిపోవడంతో పాఠశాల, మరుగుదొడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. చెట్టు పాఠశాల భవనం మీద పడి మూడు రోజులు అవుతున్న ఇప్పటివరకు ఏ అధికారి కూడా స్పందించలేదని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో పాఠశాలలు సెలవు ఇవ్వడం వల్ల పాఠశాల భవనం పై భారీ వృక్షం కూలిన ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడం చాలా అదృష్టం అని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల భవనం పై కూలిన వృక్షాన్ని తొలగించి పాఠశాలను మరుగుదొడ్లను, మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## ఏజెన్సీ మెట్ట ప్రాంత రైతులను ఆదుకోవాలి

- మాజీ జడ్పీటిసి
- ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్




**జీలుగు మిల్లి ,పెన్ పవర్ ,జులై 25** :ఏజెన్సీ మెట్ట ప్రాంతాలలో పండించే పామాయిల్ ,వర్జినియా పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ,రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందరేశ్వరి కి గతంలో రాజమండ్రిలో వినతి పత్రం అందజేసినట్లు మాజీ జెడ్పిటిసి, ఉభయ పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మ ణు గు రవికుమార్ తెలిపారు .గురువారం జీలుగుమిల్లిలో ఆయన నివాసం వద్ద మాట్లాడుతూ పామాయిల్ కు గిట్టుబాటు ధర కల్పించాలని ,ప్రస్తుతం వర్జీనియ పొగాకు ధరలు ఆశాజనకంగా ఉన్నట్లు ఆమెకు వివరించడం జరిగిందని తెలిపారు. వర్జినియా పొగాకు ధరలు ఇలాగే ఉండేటట్లు చూడాలని కోరమని అన్నారు. అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ ప్రతి రైతుకు సబ్సిడీపై ఇచ్చి రైతుల అభివృద్ధికి తోడ్పడాలని ఆమెను కోరినట్లు తెలిపారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు ఎంపీ ని కలిసిన వారిలో పోలవరం ,చింతలపూడి, గోపాలపురం ఎమ్మెల్యేలు సిరి బాలరాజు, సొంగ రోషన్ కుమార్, మద్దిపాటి వెంకట్ రాజు ఉన్నారని తెలిపారు. రానున్న రోజులలో రైతు నాయకులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ను కూడా కలవనున్నట్లు ఆయన తెలిపారు.

## శాంతించిన శబరి దోబూతులాడుతున్న గోదారమ్మ

- వరద బాధితుల్లో మళ్లీ మొదలైన ఆందోళన





**కూనవరం,పెన్ పవర్,జూలై 25.**గోదావరి,శబరి నదులు శాంతించడంతో 2వ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్న తరుణంలో మళ్లీ వరద పెరుగుతుందని సి డబ్ల్యూ సి అధికారికంగా ప్రకటించడంతో ప్రజలు హడలిపోతున్నారు. భద్రాచలం వద్ద 52 అడుగులు ప్రవహించి 45 అడుగులకు చేరి 2వ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకున్న తరుణంలోఎగువ ప్రాంతాలైన మహారాష్ట్ర,తెలంగాణ, చతిస్గడ్ ప్రాంతాల్లో భారీగా కురుస్తున్న వర్షాలకు గోదావరి పెరిగి 49.9 అడుగులకు చేరుకోవడంతో రెండవ ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. కూనవరంలో శబరి,గోదావరి వరద తగ్గడంతో ప్రజలు ముంపుకు గురైన ఇళ్లను శుభ్రం చేసుకున్నంతలోనే గోదావరి పెరుగుతుండడంతో మండల కేంద్రంలోని ప్రజల్లో ఆందోళన మొదలైంది.భద్రాచలం నుండి కూనవరం కు నిలిచిపోయిన రాకపోకలు మొదలవుతున్న తరుణంలో గోదావరి పెరుగుతుండడంతో రహదారులపై వరద ప్రవాహం మొదలై రాకపోకలు నిలిచిపోయాయి.శబరి నది శాంతించి గోదారమ్మ దోబూచులాడుతుంది.

# వరద బాధిత ముంపు ప్రాంతాలను సందర్శించిన జమాల్ ఖాన్





**చింతూరు, పెన్ పవర్, జులై 25:**గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూనవరం మండలంలో పలు గ్రామాలు ముంపుకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జే కెసిటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ గురువారం కూనవరం మండలంలో పలు ప్రాంతాలను వరద బాధితుల పరిస్థితిని కష్టాలను తెలుసుకునేందుకు పర్యటించారు. పంద్రాజుపల్లి వద్ద రోడ్డుపై వరద నీరు ఉండటంతో ట్రాక్టర్ పై వరద నీటిని దాటి తొలుత కోతుల గుట్టలోని పునరావాసం కేంద్రంలో ఉన్న నిర్వాసిత ప్రజానీకాన్ని కలుసుకొని కష్టసుఖాలు తెలుసుకున్నారు. ఫ్లడ్ షెల్టర్ లో ఉన్న ప్రజలు జమాల్ ఖాన్ రాగానే పరుగున వచ్చి తమ బాధలను ఒక్కొక్కటిగా విన్నవించారు. వీలైనంత త్వరగా పోలవరం ప్యాకేజీ పునరావాసం అందించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి పరిహారం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం నష్టపోతున్నామని, సంపాదించి కూడబెట్టినది కూడా వరదల్లో కొట్టుకుపోతుందని కన్నీళ్లు తప్ప మాకు మరేమి మిగలట్లేదని వాపోయారు. గుడారాలు వేసుకునేందుకు గతంలో ప్లాస్టిక్ బరకాలు కొందరికి మాత్రమే ఇవ్వటం జరిగిందని, అలాగే నిత్యవసర వస్తువులు బియ్యం నేటికీ పూర్తిస్థాయిలో చేరలేదని తెలిపారు. దీనికి జమాల్ ఖాన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం చేయగలిగినంత సాయం చేసినాక మిగతా వారికి ఎవరికైతే ప్లాస్టిక్ బరకాలు నిత్యవసరాలు అందలేదో వారికి తప్పకుండా జెకె సిటీ ట్రస్ట్ తరపున అందజేస్తామని ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. అనంతరం గిన్నెల బజారు సందర్శించి మాట్లాడుతూ గత 2022 వరదల సమయంలో కూడా కూనవరం, విఆర్ పురం, మండలాలకు తన వంతు సహాయంగా నిత్యావ సరాలు బరకాలను అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయదని నేను మీకు అండగా ఉంటానని ప్రభుత్వ సాయం అందరికీ అందేలా నా శ్రేయ శక్తుల కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం టేకుబాక, వెంకటాయపాలెం గ్రామాలను సందర్శించి ముంపుకు గురైన నిర్వాసితులను కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎడవల్లి భాస్కరరావు, ఉమామహేశ్వరరావు, పోడియం అప్పారావు, బరపాటి ప్రకాష్ రావు, బొట్టు భాస్కరరావు, సూఫీ, జెకె సి టీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్, రమణయ్య, యాకోబు, ఎస్కే షాజహాన్, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అన్నదానం చేసిన చంటిబాబు

- అభినందించిన ఎస్ఐ



**కూనవరం,పెన్ పవర్,జూలై 25.**గోదావరి వరదకు మండల కేంద్రంలోని ప్రజలు పునరావాస కేంద్రమైన కోతులగుట్ట ఏ పీ ఆర్ స్కూల్ రిలీఫ్ సెంటర్ నందు ఉన్న బాధితులకు జగ్గవరం గ్రామం కు చెందిన చంటిబాబు అన్నదానం చేశారు.స్థానిక ఎస్ ఐ కె శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితులలో ఉన్న వారి సమస్యను గుర్తించి అన్నదానం చేసిన చంటి బాబు ను అభినందించారు.గోదావరి వరదలు వలన మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున బాధితులు దోమతెరలను వినియోగించాలన్నారు. స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు వచ్చి వరద బాధితులకు దోమతెరలు అందించాలని కోరారు.

## ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా చాగంటి వెంకట్రావు



**కరప, పెన్ పవర్, జూలై 25:** స్థానిక వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి వంశపారంపర్య ధర్మకర్తగా చాగంటి వెంకట్రావును నియమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖనుంచి గురువారం ఉత్తర్వులు వచ్చాయి. సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి ఆలయాన్ని 1918లో చాగంటి వంశీకులు నిర్మించారు. ఇప్పటివరకు ఆవంశీకులే నిర్వహిస్తున్నారు. కాగా ఆలయాన్ని ఆలయానికి రాసిన భూమిని దేవాదాయశాఖకు నివేదించగా, వంశపారంపర్య ధర్మకర్తగా చాగంటి వెంకట్రావును నియమించడం జరిగిందని ఆశాధికారులు తెలిపారు. ఆలయంలో అర్చకులు విలపర్తి రాధాకృష్ణ ఇతర వేదపండితులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. అనంతరం కాకినాడ దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ పి.ఫణేంద్రకుమార్ ఆలయ వంశపారంపర్య ధర్మకర్తగా వెంకట్రావుతో ప్రమాణస్వీకారం చేయించారు. కరప, వేళంగి, కాకినాడ, కైకవోలు ఈఓలు కె.తిరుమలరవితేజ, మోర్త మురళీ వీరభద్రరావు, వడ్డాది సత్తిబాబు, డి.శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం పలకవర్గ మాజీసభ్యుడు చాగంటి సూరిబాబు, వివిధ పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రవరం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 25:** మండల పరిధిలోని భద్రవరం గ్రామంలో అన్న సమారాధన కార్యక్రమం గురువారం నిర్వహించారు.సిద్ధి వినాయక అలయకమిటి ఆధ్వర్యంలో వినాయక ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ గురుపూజోత్సవం నాడు గురువుల సన్మానం అనంతరం నిర్వహించాల్సిన అన్నదాన కార్యక్రమం వర్షం కారణంగా రద్దయిందన్నారు. నేడు గ్రామంలో నిర్వహించిన అన్నప్రసాదకార్యక్రమానికి గ్రామ నాయకులు తోపాటు మండల పరిధిలో పలువురు నాయకులు, ప్రజలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి బుజ్జి, జిగటాపు సూరిబాబు, కొప్పుల బాబ్జి,కూనపురెడ్డి సుబ్బారావు, జ్యోతుల పెదబాబు, బొద్దిరెడ్డి గోపి,చిక్కాల లక్ష్మణరావు, బస్సా ప్రసాద్, మైరాల కనకారావు, కర్రీ సుబ్బారావు, బుద్ధ ఈశ్వరరావు, వరసిద్ధి వినాయకఆలయ కమిటీ సభ్యులు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేరు జలాశయంలో చేపల వేటకు వెళ్ళి గల్లంతయిన వ్యక్తి మృతి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 25:** ఏలూరు జలాశయంలో చేపల వేటకు బుధవారం వెళ్ళిన ముంగర కాళహస్తి (57) అనే వ్యక్తి గల్లంతయ్యి గురువారం రిజర్వాయర్లో శవమై తేలాడు. పోలీసులు, మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, 24వ తేదీన ముంగర బీముడు కుమారుడు ముంగర కాళహస్తి ఏలేరు రిజర్వాయర్ లో పడవపై చేపల వేటకు వెళ్ళాడు. నేటి ప్రవాహం అధికంగా ఉండడంతో పడవ అదుపుతప్పడంతో కాళహస్తి నీటిలో మునిగిపోయాడని అతని భార్య ముంగర లక్ష్మి ఏలేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా బంధువులు , పోలీసు గజ ఈతగాళ్లతో వెతకగా బుధవారం కాళహస్తి ఆచూకీ తెలియలేదు. అయితే గురువారం సాయంత్రం సుమారు నాలుగు గంటల ప్రాంతంలో ప్రాజెక్టులో చనిపోయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పీఎం నిమిత్తం ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది అని పోలీసులు తెలిపారు. చనిపోయిన ఆసామీకి భార్య, ముగ్గురు ఆడపిల్లలు సంతానం ఉన్నారు. ఏలేశ్వరం పోలీసులు కేసు కట్టి,దర్యాప్తు చేస్తున్నారు.

## షిరిడిసాయిబాబా ఆలయ ప్రాంగణంలో అన్నదానం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 25:** స్థానిక షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం భక్తులు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన భక్తులు ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రతియత అన్నదాన నిర్వహించడం సాంప్రదాయంగా వస్తుంది. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఐలూరి శ్రీనివాస్ శర్మ, ఐలూరి సాయి శర్మలు మాట్లాడుతూ ప్రతి ఏడాది గురు పౌర్ణమి సందర్భంగా ఉత్సవంలో వేలాదిగా భక్తులు పాల్గొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదానంలో సుమారు 3000 మంది పైగా భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలి





- రంపచోడవరం ఐపిడిఒ పిఓ సూరజ్ గానోరే

**కూనవరం,పెన్ పవర్,జూలై25.** వరద బాధితుల కోసం సహాయక చర్యలు చేపడుతున్నామని కూనవరం తాసిల్దార్ కార్యాలయం నందు అధికారులతో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోర్ సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేసే విధంగా డివిజినల్ పంచాయతీ అధికారులతో ప్రాజెక్ట్ అధికారి కి సమావేశం లో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సూరజ్ గానోరే మాట్లాడుతూ వరదలకు సంబంధించి ముంపు గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్,పారిశుధ్య పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో వరద బాధితుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కూనవరం మండలంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆస్పత్రుల్లో జాయిన్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ద్వారా వరద బాధితులకు నిత్యవసర వస్తువులు,బియ్యం పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారులు రఘునందన్ కుమార్,తాసిల్దార్ మురళి కృష్ణ,ఎంపీడీవో లక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం

**వై రామవరం,పెన్ పవర్,జూలై 25** :జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుజూలై 25వ తేదీ నుండి ఆగస్టు 10 వరకు ప్రతి గ్రామపంచాయతీలో స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ఎంపీడీఓ కే బాపన దొర తెలిపారు.

మండలంలో సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది శుక్రవారం విధిగా గ్రామసభకు పెద్దలు,ప్రజాప్రతినిధులు,మెడికల్ సిబ్బంది, అంగన్వాడి, డ్వాక్రా, వివో ఏలు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందిని ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు. అందరి ఆధ్వర్యంలోప్రత్యేక సానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని,అదేవిధంగా అవగాహన కల్పించాలని పి ఆర్ అండ్ ఆర్.బి గౌరవ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎవరైనా నిర్లక్ష్యం వహించినచో కలెక్టర్ తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు.

# బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళి



**కాకినాడ.పెన్ పవర్ జులై 25 :**25 సంవత్సరాల క్రితం కాశ్మీర్ సైన్యం ,పాకిస్తాన్ ప్రేరేపిత కిరాయి మూకలు భారత భూభాగం కార్గిల్ లో చొరబడిన నేపథ్యంలో వారిని తిప్పి కొట్టడంలో నాటి వాజపేయి నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దీటైనా జవాబు చెప్పిందని భారతీయ జనతా యువమోర్చా అభిప్రాయపడింది పాకిస్తాన్ తో కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాల అయిన నేపథ్యంలో ఆ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు నివాళు లర్పిస్తూ భారతీయ జనతా యువమోర్చా చేపట్టిన ర్యాలీకి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణంరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొడ్డి వీరేంద్ర, జిల్లా అధ్యక్షుడు చిట్ర పాపారావు, జోనల్ ఇన్చార్జి అనపర్తి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదా మూర్తి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా స్థానిక బాలాజీ చెరువు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు సాగిన ర్యాలీ జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి పుష్పగుచ్చాలు ఉంచడంతో ముగిసింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, మాజీ సైనికులు, జిల్లా మాజీ సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో
లో బిజెపి కార్యకర్తలు భారత్ మాతాకీ జై, వీర సైనికులు అమర్ రహే అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.యువమోర్చా ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ కార్యకర్తలను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1965, 1971 లలో భారత్ తో జరిగిన యుద్ధంలో ఎదురైన పరాభవాన్ని మర్చిపోయిన పాకిస్తాన్,1999లో మరోసారి తమ సైన్యాన్ని, కిరాయి మూకలను భారతదేశ మీదకి ఉసిగొలిపిందని ,ఫలితంగా మరోసారి పాకిస్తాన్ ఓటమిని చవిచూసిందని, ద్వేషంతో తరచుగా భారతదేశంలో కయ్యానికి కాలదువ్వుతున్న పాకిస్తాన్ యుద్ధాల కారణంగా ఆర్థికంగా పతనావస్థకు చేరిన బుద్ధి రాలేదని అన్నారు. మోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం సమీప భవిష్యత్తులో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ చేజిక్కించుకున్న ఆశ్చర్యపోనవసరం లేదని ఆయన అన్నారు. భారతదేశం మీద ఏ సరిహద్దు దేశం దుస్సాహసం చేసిన తిప్పికొట్ట గల సమర్థత భారత సైన్యానికి ,మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సుంకర పావని, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, గండి కొండలరావు,బుర్ర కృష్ణంరాజు, గట్టి సత్యనారాయణ ,సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, తుమ్మల పద్మజ, రంబాల వెంకటేశ్వరరావు, కొక్కిరిగడ్డ గంగాధర్, దువ్వూరి సుబ్రహ్మణ్యం, పైడా వెంకటనారాయణ, సింగల్ దేవి సత్తిరాజు, ఏడిద కృష్ణ, ఈరంకి శాస్త్రి ,చెక్క రమేష్, శేఖర్, గుండోజి భానోజీ రావు నగరంలోని ఆరు మండలాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఫ్లెక్సీలు తొలగించండి

- సెప్టెంబర్ కల్లా ఫ్లెక్సీ ఫ్రీ సిటీ లక్ష్యం
- కమిషనర్ భావన ఆదేశం



**కాకినాడ.పెన్ పవర్ జులై 25 :**అనుమతి లేని ఫ్లెక్సీలను తక్షణమే తొలగించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతా వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక వెంకట్ నగర్ లోని సురేష్ చికెన్ సెంటర్ నుంచి సాయిబాబా ఆలయం వరకూ ర్యాలీ నిర్వహించారు.కమిషనర్ భావన ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ నగరపాలక సంస్థ అనుమతి లేని ఫ్లెక్సీలు అన్నింటినీ తక్షణమే తొలగించాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఆదేశించారు. అనుమతి లేని ఫ్లెక్సీలు,బ్యానర్లు, హెూర్డింగ్ లను తొలగించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని కోరారు. అనుమతి లేని ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా సెప్టెంబర్ నాటికల్లా కాకినాడను %-%ఫ్లెక్సీ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.నగర సుందరీకరణను దృష్టిలో ఉంచుకొని ఆయా వ్యాపార సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించి అనుమతి లేని ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు.అలా తొలగించని పక్షంలో నగరపాలక సంస్థ తరపున తొలగించి వాటిని ఏర్పాటు చేసిన సంస్థలపై తగిన చర్య తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా అనుమతి లేని ఫ్లెక్సీల తొలగింపు ప్రక్రియను ఆమె స్వయంగా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, శానిటరీ సూపర్వైజర్ రాంబాబు, పలువురు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సిజేరియన్ ఆపరేషన్

## కూనవరం సి హెచ్ సి లో విజయవంతం

**కూనవరం,పెన్ పవర్,జూలై 25 .** వరదల వలన గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని ముందస్తుగా జగ్గవరం కోతులగుట్ట నందు ఉన్న సి హెచ్ సి ఆసుపత్రికి తరలించారు. అందులో భాగంగా గురువారం నాడు ఓ గర్భిణీ స్త్రీ కి స్పెషలిస్టు వైద్యులు విజయవంతంగా సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించారు.కూనవరం ఉదయభాస్కర్ కాలనీ కి చెందిన బర్ల శ్రావణీ అనే గర్భిణీకి పురిటినొప్పులు రావడంతో వైద్యులు ఆమెకు సిజేరియన్ చేయాల్సిన అవసరం ఉందని గుర్తించారు. భద్రాచలం మరియుచింతూరు, రంపచోడవరం ఆసుపత్రులకు పంపించాలన్నా చుట్టు రహదారులపై వరద మీరు ఉండడంతో ఇబ్బంది ఏర్పండింది.దీంతో కూనవరం సూపరింటెండెంట్ జనరల్ సర్జన్ మహేష్ బాబు, ఈమెకు ఇక్కడే సిజేరియన్ ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు.ఆయన నేతృత్వంలో కూనవరం గైనకాలజిస్టు డా పి శ్వేత, రంపచోడవరం ఎనస్థీషియా వైద్యాధికారులు డా పద్మావతి సీనియర్ వైద్యులు డా టీవీ శేషిరెడ్డి ఆధ్వర్యంలో సిజేరియన్ ఆపరేషన్ ను విజయవంతంగా జరిగింది.తల్లి,మగబిడ్డ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా కె మహేశ్ బాబు తెలిపారు. కూనవరం ప్రభుత్వ ఆసుపత్రులో మొదటిగా నిర్వహించిన ఆపరేషన్ విజయవంతం కావడంతో వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆనందం వ్యక్తం చేసారు.వరదల సమయంలో గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్,డీసీహెచ్ఎస్ స్పెషలిస్టు డాక్టర్ లను పంపిండంతో ఈ ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగిందని అన్నారు.ఇప్పటి వరకు భద్రాచలం,చింతూరు, రంపచోడవరం ఏరియా ఆసుపత్రులలో మాత్రమే సీజేరియన్ ఆపరేషన్ లు జరిగేవని,ఇకపై కూనవరం సీ హెచ్ సీలో కూడా సిజేరియన్ ఆపరేషన్ అందుబాటులో కి రాడంతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరిగిందని అన్నారు.ఈ ఆపరేషన్ లో హెడ్ నర్స్ బి బొజ్జి, స్టాఫ్ నర్స్ కె పలీనా, వై అనసూర్య, సిబ్బంది సుబ్బయ్య,జీవన్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు




**కాకినాడ.పెన్ పవర్ జులై 25:**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు,కాకినాడ డియస్పీ డాక్టర్ కె.హనుమంతరావు పర్యవేక్షణలో కాకినాడ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ,కాకినాడ ఆర్టిఓ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో స్థానిక పిఆర్ డిగ్రీ కళాశాల నందు విదార్థిని,విద్యార్థులకు ట్రాఫిక్ -1 ఇన్స్పెక్టర్ యన్.రమేష్ , ట్రాఫిక్ 2 ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ వారి సిబ్బంది,కాకినాడ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ పానెల్ అడ్వకేట్ డాక్టర్ సునీల్ కాంత్ కుమార్, కాకినాడ ఆర్టీవో ఇన్ ఛార్జ్ బి.మురళీకృష్ణ ,కాకినాడ డిస్ట్రిక్ట్ రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఏ.వి. పద్మావతి,సంయుక్తంగా నిర్వహించిన రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు.
ఈ సందర్భంగా రోడ్ ప్రమాదాలను నిర్మూలించాలనే ఉద్దేశంతో వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం,త్రాగి మితిమీరిన వేగంతో నడపడం వల్ల కలిగే నష్టాలను వివరించారు.ద్విచక్ర వాహనాలకు అమర్చబడిన మోడీఫైడ్ సైలెన్సర్ల వల్ల వచ్చు శబ్దకాలుష్యం వల్ల ప్రజలకు కలుగు ఇబ్బందులను గురించి వివరిస్తూ,
టూ వీలర్స్ పై ఇద్దరి కన్నా ఎక్కువమంది ప్రయాణించరాదనే విషయాల గురించి వారికీ తెలియపరచి వాహనదారులలో చైతన్యం తీసుకుని వచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యకమం లో భాగముగా పిఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ బి వి తిరుపాణ్యం, కాలేజీ విద్యార్థిని,విద్యార్థులందరికి ట్రాఫిక్ పట్ల అవగాహన ఉండాలనే ఉద్దేశముతో ట్రాఫిక్ సంబంధించి పరీక్ష నిర్వహించి వారికీ బహుమతులు అందచేశారు. కాలేజీకి బైక్ పై వచ్చు విద్యార్థిని విద్యార్థులకి డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా కలిగి ఉండాలని, అందరూ హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఓ,పోలీసు శాఖ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# కూటురు పి హెచ్ సి కి జనరేటర్



- సంబంధిత అధికారులకు ఆదేశించిన పిఓ కావూరి చైతన్య

**కూనవరం,పెన్ పవర్,జూలై 25.**మండలంలోని పలు సమస్యలపై మండల సీపీఎం ప్రజా ప్రతి నిధులు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య మాట్లాడుతూ కూటురు ప్రభుత్వ ఆసుపత్రి నందు జనరేటర్ లేక రోగులు, వైద్యులు అవస్థలు పడవలసి వస్తుందని అన్నారు.వరదల వలన పనులు లేక ఇబ్బందులు పడుతున్న మండలంలోని ప్రతి ఒక్కరికి బియ్యం అందించాలని,రేషన్ కార్డు ఉన్న వారికే ఇస్తున్నారని, కొత్తగా పెళ్ళైన యువతి యువకులకు,చిరుద్యోగులకు బియ్యం,నిత్యవసర వస్తువులను అందించాలని కోరారు.మండలం లోని గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సరివెల నుండి చిన్నార్కూర్ కి లైన్ కలిపితే అన్నీ గ్రామాలకి విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు. పి ఓ కావూరి చైతన్య మాట్లాడుతూ కూటూరు పి. హెచ్. సి లో తక్షణమే జనరేటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు అందేశించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సోడే శంకర్,బొగ్గా వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో "ప్రపంచ ఐ వి ఎఫ్ "దినోత్సవం



**కాకినాడ.పెన్ పవర్ జులై 25 :**కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యంలో మహిళలకు పురుషులకు ఐ వి ఎఫ్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సంధర్భంగా డా అడబాల మాధవి మాట్లాడుతూ" ప్రతి సంవత్సరం జూలై 25 వ తేదీన , డాక్టర్ రాబర్ట్ జియోఫర్ ఎడ్వర్డ్స్, డా. పాట్రిక్ క్రిస్టోఫర్ యొక్క కృషి, నిబద్ధత ఫలితంగా 1978లో మొట్టమొదటి టెస్ట్ ట్యూబ్ బేబీ అయిన లూయిస్ బ్రౌన్ జన్మదినాన్ని పురస్కరింటుకుని ప్రపంచ ఎంబ్రియాలజిస్ట్ డేను (ఐ.వి.ఎఫ్ డే) ప్రజలు జరుపుకుంటారు అని అన్నారు.
ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐ.వి.ఎఫ్) అనేది వంధ్యత్వంతో పోరాడుతున్న దంపతులకు బిడ్డను కనడానికి సహాయపడే ఒక వైద్య ప్రక్రియ అని,ఈ ప్రక్రియలో స్త్రీ యొక్క అండాశయాల నుండి పరిపక్వ గుడ్లను తిరిగి పొందడం, వాటిని ప్రయోగశాలలో స్పెర్మ్‌తో ఫలదీకరణం చేయడం జరుగుతుందని బీఫలితంగా పిండాలు గర్భాశయం లోపలకి బదిలీ చేయబడతాయి అని,ఐ.వి.ఎఫ్ వివిధ సంతానోత్పత్తి అడ్డంకులను దాటవేస్తుంది అని అన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను స్వీకరించడం వలన ఐ.వి.ఎఫ్.తో మీ విజయావకాశాలను గణనీయంగా పెంచుతుందని,చికిత్సకు ముందు, చికిత్స సమయంలో మీ మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యం అని సమతుల్య ఆహారాన్ని నిర్వహించడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడి స్థాయిలను నిర్వహించడం, తగినంత నిద్ర పొందడంపై దృష్టి పెట్టడం, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషక-దట్టమైన ఆహారాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమైనది అని అన్నారు .నిపుణుల మార్గదర్శకత్వం ప్రతి దశలో ఏమి ఆశించాలో అర్థం చేసుకోవడంలో మీకు సహాయం చేస్తుందని సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి , మీ ఐ.వి.ఎఫ్ చికిత్సను విశ్వాసంతో చేరుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది అని తెలిపారు. అనంతరం కాకినాడ ఐడిఎ సభ్యులు డా మాధవి ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఐడిఎ సి డి హె,కన్వీనర్
డా అడ్డాల సత్యనారాయణ ,
డా నాగేంద్ర ,డా శ్రీవల్లి ,డా చైతన్య, డా సిరాజ్, డా సిరంగు దొరబాబు తదితరులు పాల్గొన్నారు.


# సృజనాత్మకత,జాతీయ సమైక్యతను పెంచాలి





**రంగంపేట, పెన్ పవర్, జులై 25:**విద్యార్థుల్లో సృజనాత్మకత, జాతీయ సమైక్యతను పెంచాలని మండల విద్యాశాఖ అధికారి-2 మధుసూదనరావు సూచించారు.గురువారం రంగంపేట ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి అధ్యక్షతన నిర్వహించిన శిక్ష సప్తాహ్ కార్యక్రమానికి మధుసూదన రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.యన్.ఈ.పి 2020,4వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 22 నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమాలు నెలాఖరి వరకు నిర్వహించబడతాయని ప్రధానోపాధ్యాయుడు వి.పార్థసారథి తెలిపారు. ప్రపంచ సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా విద్యార్థి,విద్యార్థినీలుదేశభక్తిని,జాతీయ సమైక్యతను భిన్నత్వంలో ఏకత్వం పెంపొందించేలా కుట్లు, అల్లికలు, చిత్రలేఖనాలు,నృత్య, నాటికలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినీలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పలు పాఠశాలల్లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ





**కాజులూరు,పెన్‌పవర్,జూలై25:**రామచంద్రపురం నియోజవర్గం పరిధిలోని పలు పాఠశాలల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు.ఈమేరకు గురువారం కె.గంగవరం మండల పరిధిలోని బట్లపాలిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ,సర్పంచ్,స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆయన కిట్లు పంపిణీ చేశారు.అలాగే రామచంద్రపురం 28వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో గుబ్బల ఏసురాజు విద్యార్థినీ , విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు.19వ వార్డులో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేశారు.వేగయమ్మపేట హైస్కూల్లో టీడీపీ నాయకులు పితాని వీరభద్రరావు,బాలకృష్ణ విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ చేశారు.కె.గంగవరం గ్రామంలో సర్పంచ్ కోటి లక్ష్మి నరసమ్మ ,స్థానిక నాయకులు బుక్స్ పంపిణీ చేశారు.వాసంశెట్టి ఆదేశాల మేరకు రామచంద్రపురం గరల్స్ హైస్కూల్లో విద్యార్థినిలకు కిట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వాసంశెట్టి సత్యంతోపాటు నియోజకవర్గం అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి,మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి,గాధంశెట్టి శ్రీధర్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కూటమి నాయకులు స్కూల్ సిబ్బంది ,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గన్నారు.

# అభాగ్యులను ఆదుకోవడంలో హెల్పింగ్ హేండ్స్ ముందంజ



**కాజులూరు,పెన్‌పవర్,జూలై25:**ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకోవడంలో హెల్పింగ్ హేండ్స్ గ్రూపు స్వచ్ఛంద సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎ.శ్రావణి అన్నారు.మండల పరిధిలోని ఆర్యవటం గ్రామానికి చెందిన నడికట్ల మధుబాబు, ఆయన తండ్రి నడికట్ల శ్రీనువాసులు నరాల బలహీనత వ్యాధికి గురైయ్యారు.దీంతో కాళు చేతులుచచ్చుబడిపోవడంతో కొంత కాలంగా వారిద్దరూ మంచానికే పరిమితమయ్యారని ఆమె తెలిపారు.ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతుందన్న విషయాన్ని హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు తెలియజేయగా, ట్రస్ట్ చైర్మన్ గుత్తుల మీరాకుమార్ రూ.25వేలు, సంస్థ సభ్యులు రూ.15వేలు మొత్తంగా రూ.40వేలు సమకూర్చి బాధితుల ఉపయోగార్థం గ్రైయిండ్, ఇతర వస్తువులను కొనుగోలు చేసి హెల్పింగ్ హేండ్స్ సభ్యులు వైద్యవిద్యార్థిని తాడి భార్గవ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అందజేశారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు రమాదేవి, సుష్మ, వీరభద్రరావు, రామతులసీ, ఉదయ్, కెవివి లక్ష్మి, కుమారి, రాజేశ్వరి, శ్రీను,శ్రీకాంత్ ,గణేష్ తదితరులున్నారు.

# ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు దూరంగా ఉండండి

కమిషనర్ భావన పిలుపు



**కాకినాడ.పెన్ పవర్ జులై 25 :** భావితరాల భవిష్యత్ కు, పర్యావరణానికి హాని కలిగే తక్కువ మందం కలిగిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లకు దూరంగా ఉండాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ పిలుపునిచ్చారు. స్థానిక 27వ డివిజన్ తిలక్ వీధిలోని సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ ఉన్నత పాఠశాల వద్ద నుంచి ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ర్యాలీని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నిషేధించిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వీటికి దూరంగా ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు. ఆ మేరకు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని కమిషనర్ కోరారు. నిషేధించిన, తక్కువ మందం కలిగిన క్యారీ బ్యాగులను వినియోగించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదే సమయంలో ప్రజలు కూడా వీటి వినియోగానికి దూరంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సుంకర పావని, ఎంహెచ్ఓ డాక్టర్ పృద్విచరణ్, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన కూటమి సభ్యులు పాల్గొన్నారు.

# శిశు అభివృద్ధికి మిషన్ శక్తి



**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై-25:** శిశు అభివృద్ధికి వందరోజుల మిషన్ శక్తి కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ డి వి ఎస్ ఆర్ ఎస్ కుమారి అన్నారు. గురువారం ఆచంట మండలం కొడమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వందరోజుల మిషన్ శక్తి కార్యక్రమం అంగన్వాడి ఆధ్వర్యంలో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ కుమారి మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధానికి గాను ప్రభుత్వం చేపట్టిన చట్టంపై ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల నిరోధానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని అన్నారు. దీనిని ఎవరైనా అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కిషోర్ బాలికలు రక్తహీనత గురికాకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు, కిషోర్ బాలికలకు పౌష్టికాహారం అందిస్తున్నామని అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్కు పనులు పరిశీలించిన వాసంశెట్టి సత్యం





**కాజులూరు,పెన్‌పవర్,జూలై25:** రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు సూర్యనగర్ 3వ వీధిలో మున్సిపాలిటీ స్థలంలో పార్కు పనులు జరుగుతున్న నేపథ్యంలో గురువారం రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం పార్కు పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని మంత్రి సుభాష్ అధికారులను ఆదేశించారు.త్వరలో పార్కు సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని సత్యం అన్నారు. పట్టణ ప్రజలకు పార్కు ఉపయోగపడే విధంగా పనులు జరుగుతున్నాయన్నారు. నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని వాడుకలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇప్పటికే చెత్తా చెదారంతో నిండివున్న ఆస్థలంలో జేసీబీ సాయంతో పని ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డేవిడ్ రాజ్, అంకం శ్రీనివాస్ గరికిపాటి సూర్యనారాయణ, కవల నానాజీ, కంచుమర్తి బాబూరావు బళ్ల సూర్యనారాయణ, గిరీష్, ప్రభుమాస్టారు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం.




**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి,గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ అన్నారు.ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామంలో ఎంపీయుపి ప్రభుత్వ పాఠశాలలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ బ్యాగ్, బెల్టు, షూస్,షాక్స్ లతో కూడిన ఐదు రకాల, సామాగ్రిని సర్పంచ్ సంగీత సుభాష్, ఏఎంసీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావులు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల నుంచి మంచి పాఠాలు నేర్చుకుని ఉన్నతమైన ఉద్యోగాలను సంపాదించాలని సూచించారు పాఠశాలకు ఏ విధమైన సమస్యలు ఉన్న తప్పకుండా.ఉపాధ్యాయులు మాకు తెలియజేస్తే ఆ సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెద్దిరెడ్డి పట్టాభి రామారావు ,యనమదల రాణిశ్రీనివాస్,శ్రీమతి తమ్మన దుర్గా భవాని,నామాల సుబ్బారావు, జంగం రామారావు ప్రధానోపాధ్యాయులు రమేష్ కనకదుర్గ,ఉపాధ్యాయులు రామకృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆదిత్యలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం



**గండేపల్లి, పెన్ పవర్, జూలై 25 :** ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల (2024-2025) ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులను ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశానికి ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్స్ లర్ డా. ఎన్. సతీష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జె.ఎన్.టి.యు.కే ఇంచార్జ్ ఉప కులపతి డా. కె.వి.ఎస్.జి. మురళి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్, కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్, టెక్నికల్ హబ్ సి.ఈ.ఓ బాబ్జి నీలం పాల్గొన్నారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సమావేశం ముఖ్య ఉద్దేశం మీ చిన్నారుల బంగారు భవిష్యత్ కు మీరు కన్న కలల సాకారానికి ఆదిత్య పై ఉంచిన గురుతర బాధ్యతను సంపూర్ణంగా నిర్వర్తించుటకు మీరు మరియు మేము అనుసరించాల్సిన విధివిధానాలను గురించి చర్చించుట గురించి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్స్ లర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. డా. సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నాను అని తెలుపుతూ విద్యార్థి గా ప్రతి ఒక్కరు నిర్దిష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని విద్యార్థుల లక్ష్య సాధనకు ఆదిత్య పరిపూర్ణమైన సహకారం అందిస్తుందని తెలిపారు. ఆదిత్య లో చేరిన ప్రతీ ఒక్కరికి మీ లక్ష్యం మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగం అయితే బిటెక్ పట్టా తో పాటు మంచి వార్షిక వేతనం తో కూడిన ఉద్యోగ నియామక పత్రం అందిస్తాం. లేదా మీ లక్ష్యం అత్యున్నత యూనివర్సిటీ లో ఉన్నత చదువు అందుకు తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. నిర్ణయం మీది అది చేరుకునే మార్గం చూపే బాధ్యత మాది ... అయితే అందుకు ఈ నాలుగు సంవత్సరాలు మా తో మీరు (విద్యార్థులు) నడవాలి. అందుకు తల్లిదండ్రులు వారి పూర్తి సహకారం అందివ్వాలి అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం అని డా. సతీష్ రెడ్డి సూచించారు. గత విద్యా సంవత్సరంలో అత్యుతమ వార్షిక వేతనాలు 33.64 లక్షలకు పైబడి మరియు 33,30,29,27, 25 లక్షలకు పైబడి ఉద్యోగాలు సాధించిన వారు మీకు ఆదర్శం అని చెప్పారు. కొలువులు సాధించడం కష్టతరమైన నేటి రోజుల్లో సైతం 2636 కొలువులు సాధించడం ఆదిత్య ఘనతకు నిదర్శనం అని అన్నారు. డా. రమేష్ మాట్లాడుతూ ప్రతి రోజు తప్పని సరిగా యూనిఫామ్ తో కళాశాలకు హాజరు కావాలని,74 శాతం హాజరు ఉండేలా చూసుకోవాలి కళాశాల క్రమశిక్షణకు భంగం కలగకుండా నడుచుకోవాలని సూచించారు. డా. మురళి కృష్ణ మాట్లాడుతూ వింటే భారతం వినాలి .. తింటే గారెలు తినాలి చదివితే ఆదిత్య లోనే చదవాలి అన్నంతగా విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆలోచన ఉంది అని అందుకు ఆదిత్య యాజమాన్యం కృషి అత్యద్భుతం అని అన్నారు. మురళీకృష్ణ ప్రసంగం ఆద్యంతం ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల అధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహంలో విద్యార్థులకు చాపలు అందజేత.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:** ఆలమూరు సమీకృత సంక్షేమ బాలుర వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు గురువారం కలవచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్డి మణిబాబు చాపలు అందజేశారు. వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు నేలపై నిద్రిస్తూ పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని ఆయన తన సొంత ఖర్చులతో చాపలు, పెన్నులు, ఫ్రూట్స్ తీసుకుని వచ్చి విద్యార్థులకు అందించారు. విద్యార్థులంతా బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. వసతి గృహంలో కొన్ని గదులకు తలుపులు లేకపోవడం తో పాటు పలు సమస్యలను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సూర్యనారాయణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# వరద సహాయక కార్యక్రమం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు యన్ ఎస్ ఎస్ బృందం




**చింతూరు, పెన్ పవర్, జులై 25:** సామాజిక కార్యక్రమాల్లో తమవంతు బాధ్యతగా చురుకుగా పాల్గొనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతూరు యన్ ఎస్ ఎస్ బృందం వరదల్లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న చింతూరు, కూనవరం మండలాలలోని అనేక గ్రామాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారి సౌజన్యంతో ఫ్లడ్ రిలీఫ్ కార్యక్రమాలు చేపట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమణిక్యం తెలియజేసారు. వివరాల్లోకి వెలితే, కళాశాల ఎన్ ఎస్ ఎస్ బృంద సభ్యులు కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ నూనె రమేష్, మంగయ్య, బృందం లోని విద్యార్థులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి పాడేరు జిల్లా శాఖ కోఆర్డినేటర్ లోహితదాస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటేశ్వరరావు తో అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశానుసరం లో భాగంగా వరదలో చిక్కుకొని నిరాశ్రాయులు గా ఉన్న శబరికొత్తగూడెం, కోడేరు, రావిగూడెం, గ్రామాల్లో గోదావరి వరద లో ఉన్న వారివద్దకు బోట్లపై ప్రయాణించి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన 600 టార్పాలిన్, దోమతెరలు పంచి వారు గుడారలు వేసుకొని ఆశ్రయం పొందెలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న అధ్యాపకులను మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నమణిక్యం అభినందించారు.

# విద్యాభివృద్ధికి 'మనకోసం మనం' సంస్థ



విద్యా సామాగ్రి పంపిణీ

**పోడూరు, పెన్ పవర్, జూలై -25:** పేదలకు సాయంతో పాటు విద్యాభివృద్ధికి మన కోసం మన సంస్థ కృషి చేస్తుందని దాత డిసిసిబి మాజీ డైరెక్టర్ చిన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు దేవల ప్రసాదు అన్నారు పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో మనకోసం మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులు తదితర విద్యాసామగ్రిని పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. జిన్నూరు గ్రామ పరిధిలోని, జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్, ఎన్.ఆర్ పేట, భూపయ్య చెరువు, పెదపేట మెయిన్ స్కూల్స్, సాకిరేవుగుంట పాఠశాలలలో మాజీ సొసైటీ అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు దేవళ్ళ ప్రసాద్ ఆర్థిక సహకారంతో 350 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. దాత దేవళ్ళ ప్రసాద్ కు సంస్థ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. మనకోసం మనం సభ్యులు కలిశెట్టి కనకారావు పడాల కృష్ణవేణి, సిద్ధార్థ, దాసరి సత్యనారాయణ, యలకల శ్రీను ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**రంగంపేట, పెన్ పవర్,జులై 25:** మండలంలో అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పర్యటించనున్నారు.శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి వెంకన్నపేట నుండి వడిశలేరు వరకు పూర్తిగా ధ్వంసం అయిన ఏడిబి రోడ్డును, బిఎస్సార్ సంస్థ ప్రారంభించిన ఏడిబి రోడ్డు అభివృద్ధి చేస్తున్న పనులను పరిశీలిస్తారు.అనంతరం రంగంపేట నుండి సింగంపల్లి గ్రామం వరకు అభివృద్ధి చేస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పరిశీలించనున్నారు.ఎమ్మెల్యే ఈ పర్యటనలో ఆర్ అండ్ బి రోడ్డు నాణ్యత,ఎస్టి రాజపురం నుండి రామస్వామి పేట వరకు బంక్ వద్ద పూర్తిగా శిథిలమైన ఏడిబి రోడ్డును తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయించాలని అధికారులకు ఆదేశించే అవకాశం ఉంది.

# దివ్యాంగుడు కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ.

ఫ్రీ టైమ్స్ సర్వీస్ పౌండేషన్ ఆధ్వర్యంలో.



**అమలాపురం రూరల్ , పెన్ పవర్, జూలై 25:** సాకూరు గ్రామానికి చెందిన నూకల వెంకట్ పుట్టుకతోనే మానసిక వికలాంగుడిగా పుట్టడంతో 18 సంవత్సరాల నుంచి మంచం మీద ఉంటూ కాలం గడుపుతున్నాడు తల్లి కుటుంబ పోషణకి కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంది ఈ విషయం తెలుసుకున్న ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ అధ్యక్షులు తులా రాంబాబు ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది,తల్లి నూకల దుర్గ మాట్లాడుతూ వివాహమైన రెండు సంవత్సరాలకే భర్త మరణించడంతో నాకున్న ఇద్దరు కొడుకులు తో కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ఒక కుమారుడు మంచం మీద ఉన్నాడు అని, ఉన్నా మరొక కుమారుడుని మంచి చదువు చెప్పించాలని కోరుకుంటున్న కానీ మాకు చదివించే అంత స్తోమత లేదని ఎవరైనా దాతలు నా కుమారుడు చదువుకి సహాయం అందజేస్తారని ప్రాధేయ పడుతున్నా అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫ్రీ టైమ్ సర్వీస్ ఫౌండేషన్ సభ్యులు, నాళం శివ, పప్పుల వినయ్ తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను శుభ్రంగా ఉంచాలి: సర్పంచి సువర్ణ రాజు

● పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచి

**పోడూరు, పెన్ పవర్, జూలై -25:** కురుస్తున్న వర్షాలకు అంటు వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోడూరు సర్పంచి శెట్టిబత్తుల సువర్ణరాజు గ్రామస్తులు సూచించార

పోడూరు మండలం పోడూరు గ్రామ పంచాయతీ చంద్రరాజు చెరువు జగనన్న లేఅవుట్ రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరును మళ్లింపు పనులను పంచాయతీ కార్యదర్శి పుచ్చకాయల రవి, సిబ్బంది ఎం నారాయణమూర్తి లతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వేసిన రోడ్లు ముంపుకు గురి కావడంతో దోమలు వ్యాప్తి చెంది స్థానికులు రోగాలకు గురికాకుండా పారిశుధ్య పనులు చేపట్టామని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛతను పాటిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పారిశుధ్య సమస్యలపై ఏ అవసరం వచ్చిన తమ దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.



# రాష్ట్ర విభజన తర్వాత జగన్ ఐదేళ్ల పాలనలోనే రాష్ట్రానికి తీవ్ర నష్టం :మంత్రి నిమ్మల

- ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు రెండుసార్లు ఢిల్లీ పర్యటన
- బాబు ఢిల్లీ పర్యటనలో ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసిన ఫలితం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు

**పోడూరు,. పెన్ పవర్, జులై -25:**రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ నష్టపోయిన దానికంటే కూడా జగన్ ఐదేళ్ల పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం ఏర్పడిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. అమరావతిలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో అనేకసార్లు ఢిల్లీకి వెళ్ళడం జరిగింది కానీ రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ తో స్పష్టమైందన్నారు. జగన్మోహన్ రెడ్డి ఢిల్లీకి వచ్చింది ఆయన బెయిల్ కోసమో? కేసుల నిమిత్తం కోసమో? ఆస్తులను కాపాడుకోవడానికో? ఆయన వెళ్లారన్నారు. అందుకే ఐదేళ్లలో ఎప్పుడూ రాష్ట్రానికి ఎక్కడ ప్రయోజనం చేకూరిందే లేదని ఇది గతమెరిగిన సత్యం అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే రెండుసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి మోడీని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర ఆర్థిక లోటు, అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు పునర్నిర్మాణం, జాతీయ రహదారులు, తడితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు. 2014లో రాష్ట్ర విభజన కంటే ఈ వైసిపి ఐదేళ్ల పాలనలోనే నష్టం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసమే సాయం కావాలని, సహాయం చేయాలని ముఖ్యమంత్రి కోరారు అన్నారు. 30 రోజుల్లో రెండుసార్లు ఢిల్లీకి వచ్చిన ఫలితం బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు అధిక మొత్తంలో నిధులు కేటాయించడంలో స్పష్టమైంది అన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ కు రాని ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 రోజుల్లోనే కనిపించిందని స్పష్టం చేశారు.



# ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన




**కాజులూరు,పెన్‌పవర్,జూలై25:**మండల పరిధిలోని గొల్లపాలెం గ్రామంలో ప్లాస్టిక్ వస్తువుల నిర్మూలనై గురువారం గొల్లపాలెం పంచాయతీలో అవహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సచివాలయం 2 కార్యదర్శి షేక్ జహంగీర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.పాలిథిన్ కవర్లుకాని, డిస్పాజిబుల్ గ్లాసులు తదితర వస్తువులు వాడరాదన్నారు. ప్లాస్టిక్ వాడకం ప్రజల ఆరోగ్యాలకు హానికరం అని ఆయన వివరించారు.ప్లాస్టిక్ వలన కలిగే అనార్ధాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.అనంతరం గొల్లపాలెం మెయిన్ రోడ్డులో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటూ పంచాయతీ సిబ్బంది పలు నినాదాలు చేశారు.అలాగే పాన్‌షాపుల వారికి, విక్రయ దారులకు వాటివలన కలుగు అనర్ధాలు,నష్టాలపై పలువురికి వివరించారు.దేనికైనా ప్రజల్లో మార్పు వస్తే ప్లాస్టిక్ వాడకం తగ్గుతోందన్నారు. ఆరోగ్యసమస్యలకు ప్లాస్టిక్ కూడా ఒక ప్రధాన కారంణం అని ఆయన వివరించారు.ప్లాస్టిక్ నిర్మూలనకు పెద్ద ఎత్తున ప్రచారం జరుగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తాడి చిన్నారెడ్డి, వీఆర్వో ఎం.ఈశ్వరరావు, వీఆర్వో వరలక్ష్మి, సచివాలయం సిబ్బంది సాయి, వీరబాబు,పద్మ,తాతారావు దితరులున్నారు.

# బాధితులకు బీమా చెక్కులు అందజేత.

- కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్.





**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:**ఇటీవల ప్రమాదవశాస్తూ గాయాలపాలైన ఆలమూరు మండలంలోని చెముడులంక గ్రామానికి చెందిన జనసేన గ్రామ ఉపాధ్యక్షుడు దొండపాటి దుర్గారావు,తమ్మన సూర్యచంద్రం, మడికి గ్రామానికి చెందిన ఉగ్గిన అర్జున్,చొప్పెళ్ళ గ్రామానికి చెందిన పల్ల కనకరావు లకు మెడికల్ ఇన్సూరెన్స్ క్రింద మంజూరైన బీమా చెక్కును నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు గురువారం ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సైనికులకు,క్రియాశీలక సభ్యులకు జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆజ్ఞలతో ప్రమాదవశాస్తూ మరణిస్తే రూ. 5 లక్షలు, గాయాల బారిన పడితే రూ 50 వేలు చొప్పున బాధితులకు భీమా చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. వాటిని వివిధ గ్రామాలలో ఆయా బాధిత కుటుంబాలకు అందజేశామన్నారు. బాధితులకు ఎల్లప్పుడూ జనసేన అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్),మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, ఎంపిటిసి సభ్యులు తమ్మన భాస్కరరావు, జాంపోలు నాగేశ్వరరావు,ఉమ్మడి పార్టీల నేతలు కొత్తపల్లి నగేష్ నాయుడు, నాగిరెడ్డి సత్యానందం,కొత్తపల్లి రాంబాబు, పాలూరి అర్జున్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురజాపులంకలో పర్యటించిన సిపిఎం పార్టీ బృందం.



**ముమ్మిడివరం, పెన్ పవర్, జూలై 25:**అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం తానే లంక గురజాపులంక కూనలంక తదితర వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటన చేస్తున్న సిపిఎం పార్టీ బృందం

వరద వల్ల తీవ్రంగా నష్టపోయిన బెండ అరటి మునగా టమోటో పచ్చిమిర్చి వంకాయ తదితర పంటలకు ప్రతి ఎకరాకు 50 వేలు నష్టపరుహారం ఇవ్వాలని నీట మునిగిన గ్రామాల ప్రజలకు నిత్యవసర వస్తువులు, భోజనాలు అందించాలని ప్రతి కుటుంబానికి 10వేలు రూపాయలు తక్షణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు బృందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది

అలాగే గత ప్రభుత్వ హయాంలో గురజాపులంకలో 2022లో వరదలు సంభవించిన సందర్భంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా కోతకి గురు కాపాడుతున్న లంక గ్రామాలను కలుపుతూ రివీట్ మెంట్ వాల్ నిర్మాణం చేస్తామని చెప్పి 3 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పడం జరిగింది. ఇది నేటికీ కార్య రూపం దాల్చలేదు తక్షణ రివీట్ మెంట్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా సిపిఎం డిమాండ్ చేసింది

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు జి దుర్గాప్రసాద్ నాయకులు పోలమూరి శ్రీనివాసరావు డి రాఘవులు వి మోహన్ రావు వి రాంబాబు లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వరద ఉధృతి పై అప్రమత్తంగా ఉండాలిబి ఆర్డీవో అంబరీష్





- వద్దుపర్రులో పర్యటించిన ఆర్డిఓ

**పోడూరు, పెన్ పవర్ జులై- 25.** గోదావరి వరద ఉధృతి పై అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని నరసాపురం ఆర్డీవో ఏ. అంబరిష్ సూచించారు.

పోడూరు మండలంలోని వద్దుపర్రులో ముంపును గురువారం పరిశీలించారు. ఆచంట వేమవరం నుండి వద్దు పర్రుచివరి పొలం వరకు మునిగిన పొలాలను సంబంధిత అధికారులు అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులు, గ్రామస్తుల నుండి గ్రామంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అడిగిన దానికి స్పందిస్తూ కలెక్టర్ అచ్యుత్ అంబరీష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, రైతులు ధాన్యం డబ్బులు మూడు నెలలైనా అంతవరకు రాలేదని సబ్ కలెక్టర్ అచ్యుత అంబరీష్ కి అవి తొందరలో ఎవరి డబ్బులు వారికి అందుతాయని, ప్రస్తుతం వరదల దృష్ట్యా, మునిగిన ప్రాంతాలలో అధికారులు నిమగ్నమై ఉన్నారని. ఇన్ ఫ్లోతగ్గిన తర్వాత వద్దిపర్రు గ్రామంలో ప్రతి సంవత్సరం వరదల సమయంలో నష్టపోతున్న రైతాంగానికి

ప్రజలు రైతులు చెప్పిన విషయాలను తమ డైరీలో రాసుకున్నారు. గ్రామస్తులు రైతులు చెప్పిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కార దిశగా వచ్చే ఏడాది కల్లా వద్దుపర్రు గ్రామం వరద ప్రభావం నుండి తప్పించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని , సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్, గ్రామ కార్యదర్శి సుజాత, మండల తాసిల్దార్ బి వివి మురళీ కృష్ణ ,మండల రెవెన్యూ అధికారి కె. రాంబాబు, మండల వ్యవసాయ అధికారి గంగుల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి పెనుమత్స రామభద్రరాజు, డ్రైన్స్ ఎఇపి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డ్రైన్స్, డిఇ .జి .వినోద్ చాంద్, డ్రైన్స్, ఎఇ .ఎం దుర్గారావు, పోడూరు మండల గ్రౌండ్ వాటర్ స్పెషల్ ఆఫీసర్ ఏడి, గంగాధర్, మండల వెటర్నరీ డాక్టర్ మహేష్ కుమార్, సిడిపిఓ ఇందిరా,తదితర శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.





- కూటమి నాయకుల హామీ

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:**ప్రభుత్వ పాఠశాలలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను విద్యా శాఖమంత్రి నారా లోకేష్ దృష్టికి శాసనసభ్యులు బండారు సత్యానందరావు దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కూటమి నాయకులు తెలిపారు. చింతలూరు ఎంపీపీ పాఠశాలలో గురువారం జరిగిన స్టూడెంట్ కిట్లు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గత రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాల నిర్వహణ నిధులు విడుదల కాకపోవడం వల్ల ఆ భారం ఉపాధ్యాయుల పై పడుతుందని ఈ అంశాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని తెదేపా రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి దండంగి మమత వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పి చదివించాలని తెదేపా జనసేన సీనియర్ నాయకులు వైట్ల గంగరాజు, వైట్ల శేషుబాబు, దేశాబత్తుల సత్యనారాయణ, దండంగి రామారావు, వాకా సుబ్బలక్ష్మి తదితరులు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మార్గాని కరుణ, ఏసు, వార్డ్ మెంబర్ అత్తిలి పద్మ, ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వాసా దుర్గాప్రసాద్, పంచాయతీ సెక్రటరీ వెంకటరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ఆలమూరు సిహెచ్సి ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి.

నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్.



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:**కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు గ్రామంలో ఎంతో ప్రాచుర్యం గల సిహెచ్సి ఆసుపత్రి గత కొన్ని ఏళ్లుగా వైద్యుల లేమితో సతమతం అవుతుందని కొత్తపేట నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా రొంగలి గోపి శ్రీనివాసులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ ను మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆసుపత్రి సమస్యలను వివరించి వినతి పత్రం అందించారు.ఆధునిక వైద్య పరికరాలు ఉన్నా కొంతకాలంగా వాడుకలో లేకపోవడంతో రోగులు ప్రైవేట్ ల్యాబ్ లను ఆశ్రయించవలసి వస్తుందని, వైద్యులతో పాటు సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుందని వివరించారు. అలాగే జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో గాయాలైన క్షతగాత్రులను ఇదే ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందిస్తారని కొంతకాలంగా ఈ ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడంతో క్షతగాత్రులను సుదూరంలో ఉన్న ఆస్పత్రికి తరలించవలసి వస్తుందని తెలిపారు. స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి త్వరలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించి ఆసుపత్రికి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు బిజెపి నాయకులు తెలిపారు.

# ప్రారంభ దశ నుంచే విద్యార్థులు క్రమశిక్షణ,నిబద్ధత అలవరచుకోవాలి.

- జనసేన నాయకులు సలాది జెపి

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 25:**ఆలమూరు మండలం,మూలస్థాన అగ్రహారం మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు జరిగిన నేను బడికి పోతా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సలాది జయ ప్రకాశ్ నారాయణ (జె.పి) పాల్గొన్నారు. విద్యార్థిని,విద్యార్థులకు బ్యాగ్ కిట్ లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రారంభ దశ నుంచే ఉపాధ్యాయులు పట్ల, తల్లిదండ్రులు పట్ల క్రమశిక్షణ, నిబద్ధత కలిగి ఉండాలి అని విద్యార్థులకు సూచనలు అందించారు. విద్యార్థుల ప్రతిభను పెంపొందించడం కోసం కూటమి ప్రభుత్వంలో విద్యా శాఖ కసరత్తులు చేస్తుందని అందుకోసం ఆ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మెలగాలని, చదువులో అద్భుత విజయాలు సాధించి గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. అయిదేళ్ల జగన్ పాలనలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయ్యిందని వ్యవస్థను గాడిలో పెట్టడానికి తమ ప్రభుత్వం ముమ్మరంగా శ్రమిస్తుందని అన్నారు.జనసేన, తెలుగుదేశం, భాజపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాటుపడుతుందన్నారు.విద్యార్థుల ప్రతిభను పెంపొందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు సాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లంక వర ప్రసాద్, పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తోట రమాదేవి, తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ గానుగుల చిన్న, తోట మూలస్వామి,రేలంగి మహేష్, పెదపూడి బాబీ, అందే వెంకటేష్, ఉప్పులూరి విజయ దుర్గ నరసింహ, ఉప్పులూరి పవన్ కుమార్,ఆకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు, జనసైనికులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com